تعاوني الزلفي

# హజ్ విధానం

అనువాదం మరియు సమర్పణ


ముహమ్మద్ నసీరుద్దీన్

Mobile :+966533458589/+919959959008

المكتب التعاوني للدعوة والإرشاد وتوعية الجاليات بالزلفي

ZULFI FOREIGNERS' GUIDANCE OFFICE



అనుమతి లేనిది ఇందులో మార్పు చేయరాదు / لا يسمح أبدا بتغيير أي شيء في هذا الملف إلا بالإذن


# హజ్ ఆదేశం

ముస్లిం స్త్రీ పురుషులపై జీవితంలో ఒకసారి హజ్ విధిగా ఉంది. అల్లాహ్ ఇలా ఆదేశించాడుః



“అక్కడికి వెళ్ళే స్థోమతగలవారికి, ఆ గృహ హజ్ చేయటాన్ని అల్లాహ్ విధిగా చేశాడు. (ఆలె ఇమ్రాన్ 3:97).

حكم الحج : الحج واجب على كل مسلم ومسلمة، مرة واحدةً في العمر، وهو الركن الخامس من أركان الإسلام . قال الله تعالى: ﴿ وَلِلَّهِ عَلَى النَّاسِ حِجُّ الْبَيْتِ مَنِ اسْتَطَاعَ إِلَيْهِ سَبِيلًا ﴾ [آل عمران:97]




# ప్రవక్త ﷺ ఉపదేశించారు: ఇస్లాం పునాది ఐదు విషయాలపై ఉంది:

1- అల్లాహ్ తప్ప సత్య ఆరాధ్యుడు ఎవడూ లేడు, ముహమ్మద్ ﷺ అల్లాహ్ యొక్క సత్య ప్రవక్త అని సాక్ష్యమివ్వడం.

2-నమాజు స్థాపించడం 3-విధిదానం చెల్లించడం

4- హజ్ చేయడం 5- రమజాను నెలంత ఉపవాసం ఉండడం.

(బుఖారి 8 ముస్లిం 16).

وقال رسول الله ﷺ : (( بني الإسلام على خمس: شهادة أن لا إله إلا الله، وأن محمدًا رسول الله، وإقام الصلاة، وإيتاء الزكاة، والحج، وصوم رمضان )) [متفق عليه: 8، 16] .




# హజ్ ఘనత

అల్లాహ్ కు చేరువగా చేసే సత్కార్యాల్లో అతిఘనత గల కార్యం ఒకటి హజ్. ప్రవక్త ﷺ ఇలా ఆదేశించారు: "ఏలాంటి వాంఛలకు లోనవకుండా, అల్లాహ్ ఆజ్ఞల్ని ఉల్లంఘించ కుండా హజ్ చేసి తరిగి వెళ్ళుతారో, వారు తమ తల్లి గర్భం నుండి పుట్టినప్పటి స్థితిలో తిరిగి వెళ్తారు". (బుఖారి 1819, ముస్లిం 1350).



فضله: الحج من أفضل الأعمال المقربة إلى الله تعالى، قال ^ : (( من حج هذا البيت، فلم يرفث ولم يفسق، رجع كيوم ولدته أمه )) [متفق عليه : 1819، 1350].




# హజ్ ఎప్పుడు విధి అవుతుంది





బుద్ధిమంతుడైన, ఈడేరిన ముస్లిం అర్హత-గలవాడైతే అతనపై హజ్ విధిగా ఉంది. అర్హత అంటే మనిషి తన సంరక్షణలో ఉన్నవారి ఖర్చులు చెల్లించాక, అతని వద్ద మక్కా రాను పోను ప్రయాణపు, తిండి ఖర్చులు అదనంగా ఉండాలి. అలాగే దారి నిర్భయంగా ఉండాలి. హజ్ చేయుటకు ఆటంకం కలిగించే ఏ అంగవైకల్యం గాని లేదా శారీరకరోగం గానీ ఉండకూడదు.

متى يجب الحج: يجب الحج على المسلم البالغ العاقل، إذا كان مستطيعًا، والاستطاعة تكون بأن يملك الراحلة والنفقة التي تكفيه ذهابًا وإيابًا من مأكول ومشروب وملبوس، وأن تكون هذه النفقة زائدة عن نفقة من تلزمه نفقتهم، ومن الاستطاعة أمن الطريق، وصحة البدن بحيث، لا يكون مصابًا بمرض أو عاهة تعوقه عن أداء الحج.



స్త్రీల విషయంలో పై నిబంధనలతో పాటు ఆమెతో తన మహ్రామ్ (భర్త లేదా వివాహనిషిద్ధమైన బంధువు) ఉండాలి. అలాగే ఆమె తన భర్త చనిపోయినందు వల్ల లేదా విడాకులు పొంది గడువులో ఉండకూడదు.

وتزيد بالنسبة للنساء إلى ما سبق اشتراط وجود المحرم، بأن يكون معها في الحج، سواء كان زوجها، أو أحد محارمها، و إذا كانت معتدة فلا تخرج للحج ؛ لأن الله نهى المعتدات عن الخروج من بيوتهن



ఇహ్రామ్: ఇది హజ్ లేదా ఉమ్రా ప్రార్థనలోనికి ప్రవేశ సంకల్పం. హజ్ లేదా ఉమ్రా చేయాలనుకున్న ప్రతి వ్యక్తిపై ఇహ్రామ్ విధిగా ఉంది. మక్కా బైటి నుండి వచ్చేవారు ప్రవక్త ﷺ నియమించిన నాలుగ హద్దుల్లో (మీఖాత్) ఏదైనా ఒక చోట నుండి ఇహ్రాం చేయాలి. ఆ మీఖాతులు ఇవిః


① జుల్ హులైఫాః ఇది మదీనకు సమీపంలో ఒక గ్రామం. ఈ రోజుల్లో దాని పేరుః అబ్యారె అలీ. ఇది మదీనవాసుల మీఖాత్.

② జుహ్ ఫాః ఇది రాబిగ్ సమీపంలో ఒక గ్రామం. ఇది సిరీయా వైపు నుండి వచ్చే వారి మీఖాత్.


③ ఖర్నుల్ మనాజిల్: దీని ప్రస్తుత పేరుః అస్సైలుల్ కబీర్. ఇది నజ్ద్ వారి మీఖాత్.

④ యలంలం: ఇది మక్కా నుండి ౯౦ కీ.మీ. దూరాన ఉంది. యమన్ వారి మీఖాత్

الإحرام : هو نية الدخول في منسك الحج، ويجب الإحرام على من أراد الحج أو العمرة. ويُحْرِمُ من أحد المواقيت التي حددها الرسول ﷺ، وهي:1- ذو الحليفة ، قرية قريبة من المدينة. 2- الجحفة وهي قرية قريبة من رابغ.3- قرن المنازل (السيل الكبير). 4- يلملم، ويبعد عن مكة تسعين كيلًا تقريبًا.



# ఇహ్రామ్ ధర్మములు






ఇహ్రామ్ కు ముందు ఈ ధర్మములు పూర్తి చేసుకోవాలి:

గోర్లు, చంకల మరియు మర్మాంగ వెంట్రుకలు, తీయడం, మీసాలు కత్తిరించడం,

స్నానం చేయడం,

శరీరానికి సువాస పూసుకోవడం. –బట్టలకు కాదు-

سنن الإحرام : يُسن قبل الإحرام: تقليم الأظافر، ونتف أو حلق شعر الإبطين، وقص الشارب، وحلق شعر العانة، والاغتسال، والتطيب، ويكون الطيب في الجسم فقط دون الملابس.




పురుషులు ధరించి ఉన్న కుట్టిన బట్టలు తీసి, ఇహ్రాం దుస్తులు అంటే పంచి, కండువలు ధరించాలి



స్త్రీలు తమకిష్టమైన ఏ బట్టలైనా ధరించవచ్చు, కాని అవి సంపూర్ణ శరీరాన్ని దాచి ఉంచవలెను. అయితే ముఖముపై నిఖాబ్, చేతులలో గ్లౌజులు తొడగకూడదు. కాని పరపురుషులు ఎదురై-నప్పుడు మాత్రం తప్పక పర్ద చేయాలి.

ويلزم عند الإحرام التجرد من المخيط، ولبس الإزار والرداء، أما المرأة، فتلبس ما شاءت مع الحرص على التستر وعدم إبداء الزينة، والحرص على ستر الوجه والكفين عند حضور الرجال الأجانب، وتجتنب لبس القفازين باليدين، والنقاب على الوجه.

# హజ్ మూడు రకాలు

## 1 - హజ్జె తమత్తుఅ◌

హాజి హజ్ మాసాల్లో మీఖాత్ నుండి కేవలం ఉమ్రా ఇహ్రాం చేసి, మళ్ళీ జిల్ హిజ్జ 8వ రోజున తానున్న ప్రాంతం నుండే హజ్ ఇహ్రాం చేస్తాడు. మీఖాతులో ఇలా సంకల్పం చేస్తాడుః లబ్బైక్ ఉమ్రతన్ ముతమత్తిఅం బిహా ఇలల్ హజ్జ్. మళ్ళీ జిల్ హిజ్జ 8వ రోజున ఇలా సంకల్పం చేస్తాడుః లబ్బైక హజ్జన్. ఇలాంటి హజ్ లో హాజి తప్పక బలిదానం ఇవ్వాల్సి ఉంటుంది. ఒక మేక ఒక హాజి వైపు నుండి సరిపోతుంది. ఏడుగురి తరఫున ఒక ఒంటె లేదా ఆవు సరిపోతుంది. అయితే మూడు రకాల హజ్ లో ఇదే (హజ్జె తమత్తుఅ){1}తమత్తుఅ ఉత్తమమైనది.

1- حَج التمتع: وهو الإحرام بالعمرة فقط في أشهر الحج، ثم إذا جاء اليوم الثامن، يُحرم الحاج من مكانه للحج، ويقول في الميقات: (**لبيك عمرة متمتعًا بها إلى الحج** ) والتمتع أفضل الأنساك، ثم يُحرم مرة أخرى للحج من مكانه ويقول: ( **لبيك حجًا** ) وفي هذا النسك يلزم الحاج هدي، وتجزىء الواحدة من الغنم في الهدي عن شخص واحد، وتجزىء الواحدة من الإبل والبقر عن سبعة أشخاص.

## 2- హజ్జె ఖిరాన్

హాజి ఒకే సమయంలో హజ్ మరియు ఉమ్రా యొక్క ఇహ్రాం చేస్తాడు. జిల్ హిజ్జ 10వ రోజు వరకు ఇహ్రాం స్థితిలోనే ఉంటాడు. మీఖాతులో ఇలా సంకల్పం చేస్తాడు. లబ్బైక్ ఉమ్రతన్ వ హజ్జన్. ఇందులో కూడా బలిదానం తప్పనిసరి.


హజ్ ఆరంభానికి కొంత సమయం ముందు వచ్చినవారి కొరకు ఈ రకమైన హజ్ చాలా సజావుగా ఉంటుంది. ఎలా అనగా, ఉమ్రా చేసిన తర్వాత హలాల్ అయి, మళ్ళీ హజ్ ఇహ్రాం చేసే అవకాశం వారికి ఉండదు గనక.

## 3- హజ్జె ఇఫ్రాద్

హాజీ కేవలం హజ్ ఇహ్రాం చేస్తాడు. మీఖాతులో ఇలా సంకల్పం చేస్తాడు: లబ్బైక్ హజ్జన్. ఈ రకమైన హజ్ లో బలిదానం ఉండదు.

2- حَج القِرَان: وهو أن يحرم مرة واحدة للعمرة والحج معًا، ويقول: ( **لبيك عمرة وحجًا** ) و يستمر على إحرامه حتى يوم النحر، ويكون هذا غالبًا لمن يأتي قبل الحج بوقت قصير لا يكفي لأن يتحلل من عمرته ثم يحرم للحج إذا جاء وقته، وفي هذا النُسك يلزم هدي. حج الإفراد: وهو أن ينوي الحج فقط ، فيحرم من

# విమాన ప్రయాణంలో ఎలా ఇహ్రాం చేయాలి?



హాజి విమాన ప్రయాణంలో ఉంటే మీఖాతులో లేదా దానికి ముందు ఇహ్రాం దుస్తులు ధరించాలి. అయితే మీఖాతులో చేయవలసిన పనులు అంటే గోర్లు, చంక, మర్మాంగ వెంట్రుకలు తీయడం స్నానం చేయడం, సువాసన పోసుకోవడం లాంటివి విమానంలో ఎక్కే ముందు చేసుకోవాలి. ఇహ్రాం దుస్తులు ధరించాలి. మీఖాతులో చేరినప్పుడు లేదా దానికి కొంచం ముందు ఇహ్రాం చేయాలి.

إذا كان مسافرا عن طريق الجو، فعليه الإحرام عند محاذاة الميقات، أو قبله بمدة كافية إذا صعب عليه معرفته، ويعمل كل ما يتم عمله في الميقات من تنظف وتطيب، وتقليم الأظافر، ولبس الإحرام إن أراد قبل الصعود إلى الطائرة، أو في الطائرة ثم ينوي الإحرام قبل الوصول إلى الميقات أو عند محاذاته.

# ఇహ్రామ్ విధానం

ఇహ్రామ్ ఈ విధంగా చెప్పాలిః

1- హజ్జె తమత్తుఅ చేయాలనుకునేవారు. లబ్బైక్ ఉమ్రతన్ ముతమత్తిఅన్ బిహా ఇలల్ హజ్జ్ అనాలి.

2- హజ్జె ఖిరాన్ చేయువారు లబ్బైక్ ఉమ్ర తన్ వ హజ్జన్ అనాలి.

3- హజ్జె ఇఫ్రాద్ చేయువారు లబ్బైక్ హజ్జన్ అనాలి.

ఇహ్రామ్ నుండి మొదలుకొని కాబా ప్రదక్షిణం ప్రారంభించే వరకు "తల్బియ" చదువుతూ ఉండాలిః లబ్బైక్ అల్లాహుమ్మ లబ్బైక్, లబ్బైక లా షరీక లక లబ్బైక్, ఇన్నల్ హంద వన్నిఅమత లక వల్ ముల్క్, లా షరీక లక.

لَبَّيْكَ اللَّهُمَّ لَبَّيْكَ لَبَّيْكَ لَا شَرِيكَ لَكَ لَبَّيْكَ إِنَّ الحَمْدَ وَالنِّعْمَةَ لَكَ وَالمُلْكَ لَا شَرِيكَ لَكَ


**طريقة الإحرام أن يقول:** ١- لبيك عمرة متمتعا بها إلى الحج، هذا إذا كان يريد أن يحج حج تمتع. ٢- لبيك عمرة وحجا، هذا إذا كان يريد القران. ٣- لبيك حجا، هذا إذا كان يريد الإفراد.

بعد الإحرام تسن التلبية وتكرارها من حين الإحرام حتى البدء بالطواف بالبيت، وهي أن يقول: (لَبَّيْكَ اللَّهُمَّ لَبَّيْكَ، لَبَّيْكَ لاَ شَرِيْكَ لَكَ لَبَّيْكَ، إِنَّ الحَمْدَ وَالنِّعْمَةَ لَكَ وَالمُلْكَ لاَ شَرِيْكَ لَكَ)

# ఇహ్రాం నిషేధాలు



① తల వెంట్రుకలు మరియు శరీర వెంట్రు కలు తీయడం. కాని అవసరమున్నప్పుడు మెల్లగా తల గోకుట నేరం కాదు.



② గోళ్ళు తీయుట. కాని గోరు విరిగినా లేదా నొప్పి ఉండటం వలన దాన్ని తీసినా పాపం లేదు





③ సుగంధం మరియు సువాసన సబ్బుల ఉపయోగం



④ సంభోగం మరియు దానికి సంబంధించిన విషయాలు. ఉదాః పెళ్ళి చేసుకొనుట, చేయించుట, భార్యభర్తల సరసాలడడం వగైరా

⑤ చేతులలో గ్లౌసులు వేసుకొనుట





⑥ వేటాడటం

## పై విషయాలు స్త్రీ పురుషులందరిపై నిషిద్ధం

محظورات الإحرام: ٢- إزالة شعر الرأس وغيره من سائر الجسد ، لكن لا بأس بحك الرأس برفق عند الحاجة. ٣٣- تقليم الأظافر ، لكن لو انكسر ظفره ، أو آلمه فلا بأس بإزالته. ٤- استعمال الطيب وكذا الصابون المعطر. ٥- الجماع ودواعيه، كعقد النكاح، والنظر بشهوة، والمباشرة، والتقبيل، وغيره.٦- لبس القفازين ، وهما ما يلبس في اليدين. ٧- قتل الصيد . وهذه الأشياء محرمة على الرجال والنساء

# ప్రత్యేకంగా పురుషులపై నిషిద్ధమున్న విషయాలు ఇవి

① కుట్టిన బట్టలు ధరించడం. కాని అవసర ముంటే బెల్ట్, గడియారం మరియు కళ్ళ జోళ్ళు ఉపయోగించవచ్చును.



② తలకు అంటుకొని యుండే ఏదైనా వస్తువు ఉపయోగించడం. కాని అంటుకొని ఉండని గొడుగు, వాహణము మరియు గుడారాలు లాంటివి ఉపయోగించవచ్చును



③ మేజోళ్ళు తొడుగుట. కాని సైండిల్ మరియు చెప్పులు లేనప్పుడు మడమలు కనబడునటువంటి బూట్లు ఉపయోగించ వచ్చును








بالنسبة للرجال يحرم أيضا: ١- لبس المخيط ، لكن يجوز للمحرم لبس ما يحتاجه كالسبتة ، والساعة ، والنظارة ، ونحو ذلك. ٢- تغطية الرأس بملاصق ، أما غير الملاصق فلا بأس به ، كالشمسية ، والسيارة ، والخيمة ، ونحو ذلك. ٣- لبس شُرَّابات الأرجل ، ويجوز لبس الخف إذا لم يجد النعلين

# పై నిషిద్ధ కార్యాలు చేసినవాని మూడు స్థితులు

① అకారణంగా చేసినతను పాపాత్ముడగును. ఇంకా అతనిపై 'ఫిద్య' (ప్రాయశ్చితం) కూడా విధియగును



② ఏదైనా అవసరం ఉండి చేసినవాడు పాపాత్ముడు కాడు. కాని ప్రాయశ్చితం చెల్లించాలి

③ ఏదో కారణంగా -ఉదాః తెలియక, మరచిపోయి, లేదా ఒకరి ఒత్తిడితో నిస్సహా యుడై- చేసినవాడు పాపాత్ముడూ కాడు, అతనిపై ప్రాయశ్చితమూ లేదు

ومن فعل شيئًا من تلك المحظورات ؛ فله ثلاث حالات: ١- أن يفعله بلا عذر ، فهو آثم ، وعليه فدية.
٢- أن يفعله لحاجة ، فلا إثم عليه ، لكن عليه فدية. ٣- أن يفعله وهو معذور ، إما جاهلًا ، أو ناسيًا ،
أو مُكرهًا ، فلا إثم عليه ، وليس عليه فدية.

# మస్జిదుల్ హరాంలో ప్రవేశిస్తూ దుఆ






మస్జిదె హరాం లో కుడి కాలుతో ప్రవేశిస్తూ ఈ దుఆ చదవడం ధర్మః అల్లాహుమ్మఫ్ తహ్ లీ అబ్వాబ రహ్మతిక

"అల్లాహ్ నా కొరకు కరుణ ద్వారాలను తెరుచు"

ఇతర మస్జిదులలో కూడా ఇదే దుఆ చదవాలి. మళ్ళీ కాబా తవాఫ్ చేయుటకు దానివైపున వెళ్ళాలి





## తవాఫ్:

అంటే అల్లాహ్ యొక్క ఇబాదత్ ఉద్దేశ్యం తో కాబా చుట్టున ఏడు సార్లు ప్రద క్షిణం చేయుట. అది హజ్రె అస్వద్ నుండి ప్రారంభించి అక్కడే ముగించాలి. కాబా తన ఎడమ వైపు ఉండాలి. వుజూ స్థితిలో ఉండడం కూడా తప్పనిసరి.

عند دخول المسجد الحرام يُسن تقديم الرجل اليمنى وقول: (**اللهم افتح لي أبواب رحمتك** ) وهذا عام لجميع المساجد ، ثم يتجه مباشرة إلى الكعبة ليطوف بها. **والطواف**: هو الدوران حول الكعبة سبع مرات تعبدًا لله ، مبتدءًا بالحجر الأسود ، ومنتهيا إليه ، جاعلًا الكعبة عن يساره ، ويجب أن يكون متوضئًا

# తవాఫ్ విధానం





① హజ్రె అస్వద్ వద్దకు వెళ్ళి కుడి చేయితో దాన్ని ముట్టుకొని బిస్మిల్లాహి వల్లాహు అక్బర్ అనాలి. వీలవుతే దాన్ని చుంబించాలి. చుంబించడం వీలు కానిచో చెయ్యితోముట్టుకొని చెయ్యిని చుంబించాలి. చెయ్యితో ముట్టుకొనుట కూడా సాధ్యపడకుంటే దాని సూటిగా నిలబడి దాని వైపు చెయ్యితో సైగ చేస్తూ బిస్మిల్లాహి వల్లాహు అక్బర్ అనాలి. కాని చెయ్యిని చుంబించకూడదు. కాబాను ఎడమ వైపు ఉంచి తవాఫ్ ప్రారంభించాలి. తన భాషలో తన కొరకు తాను కోరినవారి కొరకు అధికంగా దుఆ చేయాలి. లేదా ఖుర్ఆన్ పారాయణం చేయదలుచుకుంటే అది చేయాలి.

**తవాఫులోని ఒక్కో రౌండ్ కు ఒక్కో దుఆ అని ప్రవక్తతో రుజువు లేదు**

**وصفة الطواف هي:** ١- يذهب إلى الحجر الأسود ويستلمه بيده اليمنى ويقول: ( **بسم الله، والله أكبر**) ويقبله إن أمكن ، وإن لم يُمكنه تقبيله استلمه بيده وقبَّل يده ، أمَّا إذا لم يتيسر استلام الحجر الأسود ، فيستقبله ويشير إليه بيده ، ويقول: ( **الله أكبر** ) ولا يقبل يده ، ثم يجعل الكعبة عن يساره ، ويبدأ الطواف ، ويدعو الله بما شاء من الأدعية ، أو قراءة ما تيسر من القرآن ، وللحاج أن يدعو بلغته له ولمن يريد ، وليس هناك دعاء مخصص لذلك.

② రుక్నె యమాని వద్ద చేరుకున్నాక వీలవుతే దాన్ని ముట్టుకుంటూ అల్లాహు అక్బర్ అనాలి. కాని చెయ్యిని చుంబించ కూడదు. వీలు కాకుంటే (తవాఫ్ చేస్తూ ఉండాలి). చెయ్యితో సైగ చేయకూడదు. అల్లాహు అక్బర్ అనకూడదు. రుక్నె యమాని మరియు హజ్రె అస్వద్ మధ్య ఈ ఆయతు చదవాలిః రబ్బనా ఆతినా ఫిద్దున్ యా హసనతౌఁ వఫిల్ ఆఖిరతి హసనతౌఁ వఖినా అజాబన్నార్. (బఖర 2:201)




③ హజ్రె అస్వద్ వద్ద చేరుకొని దానిని చెయ్యితో ముట్టుకుంటూ, వీలు కాకుంటే దాని వైపు చెయ్యితో సైగ చేస్తూ అల్లాహు అక్బర్ అనాలి

٢- إذا وصل إلى الركن اليماني ، يستلمه بيده اليمنى ، إن استطاع ويقول: ( **بسم الله ، والله أكبر** ) ولا يقبل يده ، وإن لم يستطع ، فإنه يَستمر في سيره ولا يشير بيده ، ولا يكبر، ويقول بين الركن اليماني وبين الحجر الأسود: ﴿**رَبَّنَا آتِنَا فِي الدُّنْيَا حَسَنَةً وَفِي الآَخِرَةِ حَسَنَةً وَقِنَا عَذَابَ النَّارِ**﴾[**البقرة:٢٠١** ]. ٣- إذا وصل إلى الحجر الأسود ، يستلمه بيده ، وإن لم يستطع ، فيشير إليه بيده ويكبر قائلا: ( **الله أكبر** ).

## ఈ విధంగా ఏడు ప్రదక్షిణాల్లో ఒకటి పూర్తయింది. మిగితవి ఇలా పూర్తి చేయాలి

④ తవాఫ్ చేస్తూ ఉండాలి. మొదటి చక్కరులో చేసినట్లే మిగిత చక్కర్లలో చేయాలి. హజ్రె అస్వద్ చేరుకున్నప్పుడల్లా అల్లాహు అక్బర్ అనాలి. ఏడవది పూర్తయిన తరువాత కూడా అనాలి

మొదటి మూడు చక్కర్లలో "రమ్ల్" చేయాలి. మిగితవాటిలో సామాన్య నడక నడవాలి. "రమ్ల్" అంటే దగ్గర దగ్గర అడుగులు వేస్తూ వేగంగా నడుచుట. (అయితే ఇలా నడవడంలో తనకు లేదా ఇతరులకు ఇబ్బంది కలగకూడదు).

هكذا يكون قد انتهى شوطٌ واحدٌ من أشواط الطواف السبعة ، ولإكمال بقية الأشواط:
٤- يستمر في الطواف ، ويفعل مثل ما فعل في الشوط الأول حتى يكمل سبعة أشواط ، يكبر كلما مر بالحجر الأسود ، وبعد الشوط السابع كذلك . ويسن أن يَرمَلَ في الأشواط الثلاثة الأول ، ويمشي في الأربعة الباقية ، والرَّمَل هو: الإسراع في المشي مع مقاربة الخطا ،




తవాఫ్ చేస్తున్నప్పుడు "ఇజ్తిబా" చేయడం కూడా ప్రవక్త సంప్రదాయం. అంటే ప్రక్క చిత్రంలో చూస్తున్నట్లు కుడి భుజము క్రింది నుండి దప్పటిని తీసుకోవాలి, కుడి భుజము మీద ఉండకూడదు.

రమ్ల్ మరియు ఇజ్తిబా ఇవి రెండు హజ్ లేదా ఉమ్రా చేయడానికి వచ్చిన వారు చేసే తొలి తవాఫులో మాత్రమే చేయదగినవి.

كما يسن له الاضطباع في جميع هذا الطواف ، وهو أن يجعل الرداء تحت منكبه الأيمن ، وطرفيه على عاتقه الأيسر ، والرمل والاضطباع يكونان فقط في الطواف الأول الذي يأتي به الحاج أوالمعتمر كلما قدم إلى مكة.


# తవాఫ్ తర్వాత రెండు సున్నతులు



తవాఫ్ తరువాత మఖామె ఇబ్రాహీం వెనక - అనగా అది తనకు మరియు కాబాకు మధ్యలో ఉన్నట్లుగా- నిలబడి రెండు రకా తుల నమాజు చేయుట ధర్మం. నమాజుకు ముందే తన దుప్పటిని రెండు భుజాలపై వేసుకోవాలి. ఏ ఒక్క భుజము నగ్నంగా ఉండకూడదు. మొదటి రకాతులో సూరె ఫాతిహా తరువాత ఖుల్ యా అయ్యుహల్ కాఫిరూన్, రెండవ రకాతులో సూరె ఫాతిహా తరువాత ఖుల్ హువల్లాహు అహద్ చదవాలి.

## జనసమ్మర్ధంలో దాని వెనక నమాజు చేయలేకపోతే మస్జిదె హరాం లో ఎక్కడైన చేయవచ్చును

بعد الطواف ، من السنة أن يصلي ركعتين خلف مقام إبراهيم ، بحيث يكون المقام بينه وبين الكعبة ، ويرتدي بردائه قبل أن يصلي ، فيجعله على كتفيه وطرفيه على صدره ، ويقرأ في الركعة الأولى : الفاتحة و قل يا أيها الكافرون ، وفي الركعة الثانية : الفاتحة وقل هو الله أحد ، وإن لم تتيسر الصلاة خلف المقام ؛ لشدة الزحام ؛ فيصلي في أي مكان من المسجد.





# సఫా మర్వాల మధ్య సఈ

ఇక 'మస్అ' (సఫా, మర్వాల మధ్యలో 'సఈ' చేసే స్థలం) వైపుకు వెళ్ళి, సఫా దగ్గరికి చేరుకుంటూ "ఇన్నస్సఫా వల్ మర్వత మిన్ షఆఇరిల్లాహ్" చదవాలి



కాబా కనబడేటట్లు సఫా కొండ ఎక్కాలి, దాని వైపు అబిముఖమై రెండు చేతులు ఎత్తాలి, అల్లాహ్ స్తోత్రములు పఠించాలి

**السعي** : بعد ذلك يذهب إلى المسعى، ويتجه إلى الصفا، ويقرأ إذا اقترب منه: ﴿إِنَّ الصَّفَا وَالْمَرْوَةَ مِنْ شَعَائِرِ اللّٰهِ فَمَنْ حَجَّ الْبَيْتَ أَوِ اعْتَمَرَ فَلَا جُنَاحَ عَلَيْهِ أَنْ يَطَّوَّفَ بِهِمَا وَمَنْ تَطَوَّعَ خَيْرًا فَإِنَّ اللّٰهَ شَاكِرٌ عَلِيمٌ﴾ [البقرة:١٥٨] ويصعد على الصفا حتى يرى الكعبة، ثم يستقبلها ويرفع يديه ويحمد الله ويدعو بما شاء.





ఈ దుఆ మూడు సార్లు చదవాలి

**లాఇలాహ ఇల్లల్లాహు వల్లాహు అక్బర్, లాఇలాహ ఇల్లల్లాహు వహ్ దహు లాషరీకలహూ లహుల్ ముల్కు వలహుల్ హమ్దు యుహ్ యీ వ యుమీతు వహువ అలా కుల్లి షైఇన్ ఖదీర్. లాఇలాహ ఇల్లల్లాహు వహ్ దహూ అంజజ వఅదహూ వనసర అబ్దహూ వహజమల్ అహ్ జాబ వహ్దహూ**


**మూడు సార్ల మధ్యలో దీర్ఘంగా దుఆ చేయాలి**

ويدعو بهذا الدعاء: ( لا إله إلا الله، والله أكبر لا إله إلا الله وحده لا شريك له له الملك وله الحمد يحيي ويميت وهو على كل شيء قدير، لا إله إلا الله وحده أنجز وعده ونصر عبده وهزم الأحزاب وحده ) ثم يدعو طويلًا ، ويكرر ذلك ثلاث مرات.




ఆ తరువాత సఫా నుండి దిగి మర్వా వైపు నడవాలి. పచ్చరంగు స్తంభం వద్దకు చేరినప్పుడు శక్తి ప్రకారం పరుగుతీయడం ధర్మం. ఇలా రెండవ పచ్చరంగు స్తంభం వరకు. ఇతరులకు బాధ కలిగించకూడదన్న షరతును మరవవద్దు. ఈ పరుగు పురుషుల వరకే పరిమితం. స్త్రీలకు దీని అర్హత లేదు. మర్వా చేరుకొని దానిపై ఎక్కి ఖిబ్లా దిశలో నిలబడి చేతులు ఎత్తి సఫాపై చేసినటు వంటి దుఆ చెయ్యాలి. అయితే మన భాషలో మనకిష్టమున్న దుఆ కూడా చేసు కోవాలి. ఇక్కడికి ఏడిట్లో ఒకటి పూర్తయింది. మిగిత ఆరు ఇలాగే పూర్తి చేయాలి. ప్రతీ సారి సఫా మరియు మర్వాల వద్ద దుఆ చేయాలి. పచ్చ రంగుల స్తంభాల మధ్య పరుగుతీయాలి. సఈ మధ్యలో దుఆ ఎక్కువ చేయాలి.

بعد ذلك ينزل ماشيًا متجهًا إلى المروة ، وإذا وصل إلى العلم الأخضر ، يسن له الإسراع حسب الاستطاعة ، حتى يصل العلم الأخضر الآخر ، شريطة أن لا يؤذي أحدًا ( والإسراع خاص بالرجل دون المرأة ) ، ثم إذا وصل إلى المروة ، يصعد ويستقبل القبلة ويرفع يديه ويقول ما قاله على الصفا ، عند ذلك يكون قد أنهى شوطًا واحدًا من أشواط السعي السبعة، ، بعد الدعاء ، ينزل من المروة متجهًا إلى الصفا ، ويفعل كما فعل في الشوط الأول ، ويسن الإكثار من الدعاء أثناء السعي.



హాజి తమత్తుఅ చేయువాడైతే సఈ తర్వాత తల వెంట్రుకలు తీయించుకొని ఉమ్రా ముగించాలి. ఇహ్రామ్ నుండి హలాల్ అయి, సాధారణ దుస్తులు ధరించాలి.

జిల్ హిజ్జ ఎనిమిదవ రోజున జొహరు నమాజుకు కొంచెం ముందు తనున్న ప్రాంతం నుండే హజ్ కొరకు ఇహ్రాం చేస్తూ, ఉమ్రా కొరకు ఇహ్రామ్ చేయు సందర్భంలో చేసిన పనులు ఇప్పుడు చేసి హజ్ సంకంల్పం మనుసులో చేసుకొని లబ్బైక్ హజ్జన్ అనాలి. ఆ తరువాత తల్ బియ చదవాలి. లబ్బైక్ అల్లాహుమ్మ లబ్బైక్, లబ్బైక లా షరీక లక లబ్బైక్, ఇన్నల్ హంద వన్నిఅమత లక వల్ ముల్క లా షరీక లక.

**హజ్జె ఖిరాన్, హజ్జె ఇఫ్రాద్ చేయువారు తల వెంట్రుకలు తీయవద్దు, ఇహ్రాం దుస్తులు తీయవద్దు, ఇహ్రాం నిషేధాలకు చేరువుగా అవకూడదు**

إذا كان الحاج متمتعًا فإنه يمكنه بعد السعي أن يحلق وينهي عمرته ، ويلبس ثيابه ، ويتحلل من الإحرام ، فإذا جاء اليوم الثامن ، يحرم للحج قبيل صلاة الظهر من مكانه الذي هو فيه ، ويفعل كل ما فعله عند إحرامه للعمرة ، ثم ينوي الحج قائلا: ( **لبيك حجا، لبيك لا شريك لك لبيك، إن الحمد والنعمة لك والملك لا شريك لك** ) أما المفرد والقارن لا يمس من شعره ولا يتحلل بل يستمر في إحرامه



# జిల్ హిజ్జ 8 (ఎనిమిద)వ రోజు

ఈ రోజు హాజి మినా వెళ్ళి జొహ్ర్, అస్ర్, మగ్రిబ్, ఇషా మరియు ఫజ్ర్ నమాజులు చేయాలి. ప్రతి నమాజు దాని సమయంలో మరియు నాలుగు రకాతుల నమాజు ఖస్ర్ చేసి రెండు రకాతులు చేయాలి.




**اليوم الثامن من ذي الحجة** : يذهب الحاج إلى منى ويصلي فيها الظهر والعصر والمغرب والعشاء والفجر ، يقصر فيها الصلاة الرباعية فيصليها ركعتين.

# తొమ్మిదవ రోజు (అరఫ రోజు)




సూర్యోదయము తరువాత హాజి అరఫాత్ వెళ్ళి అచ్చట సూర్యాస్తమయం వరకు ఉండాలి. పొద్దు వాలిన తరువాత జోహ్ర్, అస్ర్ కలిపి ఖస్ర్ చేయాలి. నమాజ్ తరువాత అల్లాహ్ స్మరణము, దుఆ మరియు తల్ బియలో నిమగ్నులై, వినయ విధేయతతో అల్లాహ్ ను వేడుకుంటూ తన కొరకు మరియు ముస్లిముల కొరకు అల్లాహ్ తో అడుగుతూ తనిష్ట ప్రకారం దుఆ చేసుకోవాలి. చేతులు ఎత్తి దుఆ చేయడం చాలా మంచిది.




**اليوم التاسع ( يوم عرفة ):** بعد طلوع الشمس ، يذهب الحاج إلى عرفة ويبقى فيها حتى غروب الشمس ، ويصلي الظهر والعصر جمعًا وقصرًا إذا زالت الشمس ، ثم بعد الصلاة يتفرغ للذكر والدعاء والتلبية ، ويسن الإكثار من الدعاء والتضرع إلى الله ، ويسأل الله لنفسه وللمسلمين ، ويدعو بما شاء ، ويستحب رفع اليدين عند الدعاء.




అరఫాత్ లో నిలవడం హజ్ రుకున్ లలో ఒకటి. ఇచ్చట నిలవనివారి హజ్ కానేకాదు. ఇచ్చట నిలుచు సమయం 9వ జిల్ హిజ్జ సూర్యోదయమం నుండి పదవ జిల్ హిజ్జ ఉషోదయం వరకు. ఎవరైతే ఈ పగలు మరియు రాత్రిలో ఏ కొంత సమయం నిలిచినా వారి హజ్ సరియగును. హాజి అరఫాత్ హద్దులోపల ఉండుట తప్పనిసరి. ఆ రోజున హద్దు లోపల ఉండకుండా బైట ఉన్నవారి హజ్ నెరవేరదు.

والوقوف بعرفة ركن من أركان الحج ، ومن لم يقف بعرفة لم يصح حجه ، ووقت الوقوف فيها يكون من طلوع شمس اليوم التاسع إلى طلوع فجر اليوم العاشر ، فمن وقف بعرفة من ذلك ساعة من ليل أو نهار فقد تم حجه ، ولا بد للحاج أن يتأكد أنه داخل حدود عرفة.










అరఫ రోజు కచ్చితంగా సూర్యాస్తమయం అయిన తరువాత అరఫాత్ నుండి ముజ్ దలిఫా వైపునకు పూర్తి శాంతి, మర్యాదతో ఘనమైన శబ్దముతో తల్ బియ చదువుతూ వెళ్ళాలి.

ముజ్ దలిఫా చేరుకొని ముందు మగ్రిబ్, ఇషా నమాజులు కలిపి ఖస్ర్ చేయాలి.

నమాజు తరువాత తన స్వంత పనులు చేసుకోవచ్చును. అది భోజనం తయారి, తదితర పనులు. చురుకుదనంతో ఫజ్ర్ నమాజు కొరకు మేల్కొనుటకు తొందరగా పడు కోవడం చాలా మంచిది.

إذا تأكد من غروب الشمس يوم عرفة يذهب إلى مزدلفة بسكينة ووقار رافعًا صوته بالتلبية. **وعند الوصول إلى مزدلفة** يصلي المغرب والعشاء جمعًا وقصرًا ، وذلك حال وصوله إليها ، وبعد الصلاة يمكنه ترتيب أموره من إعداد الطعام وغير ذلك ، ويفضل النوم المبكر من أجل الاستيقاظ نشيطًا لصلاة الفجر.

# పదవ రోజు (పండుగ రోజు)









① ఫజ్ర్ నమాజు సమయమయిన వెంటనే నమాజు చేసుకొని అక్కడే కూర్చోని ప్రకాశమాన వరకు అధికంగా జిక్ర్, దుఆలు చేస్తూ ఉండాలి.

② ఏడు చిన్న రాళ్ళు తీసుకొని సూర్యోదయముకు ముందే తల్ బియ చదువుతూ మినా వెళ్ళాలి.

③ జమ్రు అఖబ (జమ్రు కుబ్రా, సామాన్యాంగా ప్రజలు దాన్ని పెద్ద షైతాన్ అంటారు) చేరుకునే వరకు తల్ బియ చదువుతూ ఉండాలి. ఏడు రాళ్ళు, ప్రతి రాయి అల్లాహు అక్బర్ అంటూ ఒక్కొక్కటేసి జమ్రు అఖబపై విసరాలి.

**اليوم العاشر (يوم العيد)** : ١- إذا جاء وقت صلاة الفجر يصليها ثم يجلس في مكانه ، ويكثر من الذكر والدعاء حتى يسفر جدًا. ٢- يلتقط سبع حصيات صغيرة بحجم الفستق تقريبًا ، ثم يذهب ملبيًا إلى منى قبل أن تطلع الشمس. ٣- يستمر في التلبية حتى يصل إلى جمرة العقبة (الجمرة الكبرى)، ويبدأ برمي الجمار السبع واحدة واحدة ويقول مع كل حصاة : ( الله أكبر ).



④ రాళ్ళు విసిరిన తర్వాత తమత్తుఅ; మరియు ఖిరాన్ చేసేవారు ఖుర్బానీ చెయ్యాలి. మరియు అందులో నుంచి వారు స్వయంగా తినడం, ఇతరులకు దానం చేయడం, బహుమానంగా పంపడం అభిలషణీయం.



⑤ ఖుర్బానీ తర్వాత తల కొరిగించాలి. లేదా కటింగ్ చేయించుకోవాలి. తల కొరిగించడం ఎక్కువ పుణ్యం. స్త్రీలు తమ తల వెంట్రుకలను మూడు సెంటిమీటర్లు కత్తిరించుకోవాలి.


٤- بعد الرمي ، ينحر الهدي ، إن كان متمتعًا أو قارنًا ، ويستحب له أن يأكل منها وأن يهدي ويتصدق. ٥- بعد أن ينحر الهدي يحلق رأسه كله أو يقصره كله والحلق أفضل . وأما النساء فَيُقصِّرن فقط من كل ظفيرة قدر أنملة (قرابة ثلاثة سنتمترات).




ఈ ఐదు పనులు చేశాక ఇప్పుడు హాజి స్నానం చేసి, సువాసన పూసుకొనుట, సామాన్య దుస్తులు ధరించుట అభిలషణీయం. ఎందుకనగా హాజిపై ఇహ్రామ్ వలన నిషిద్ధ- మున్న పనులు అంటే కుట్టిన బట్టలు ధరించడం, సువాసన పూసుకోవడం, గోళ్ళు, వెంట్రుకలు తీయడం లాంటివి యోగ్యమగును. కాని భార్యభర్తల సంభోగ నిషిద్ధత కాబా యొక్క తవాఫ్ ముగిసే వరకు ఉండును.




بعد هذا يباح للحاج ما كان ممنوعًا بالإحرام ، من اللباس ، والطيب ، وقص الأظافر ، وإزالة الشعر ، لكن يبقى ممنوعًا من النكاح حتى يطوف بالبيت ، ويستحب له بعد هذا أن يغتسل ، ويتنظف ، ويتطيب ، ويلبس ثيابه .




⑥ తవాఫే హజ్ (తవాఫే ఇఫాజ) చేయుటకు కాబా వద్దకు వెళ్ళాలి. కాబా చుట్టు ఏడు సార్లు ప్రదక్షిణం చెయ్యాలి. తర్వాత మఖామె ఇబ్రాహీం వద్ద రెండు రకాతుల నమాజు చెయ్యాలి. ఆ తర్వాత హజ్జె తమత్తుఅ చేయువారు సఫా మర్వాల మధ్య సఈ చెయ్యాలి.

٦- يذهب إلى البيت الحرام لأداء طواف الحج (طواف الإفاضة) ، حيث يطوف حول الكعبة سبعة أشواط ، يصلي بعدها ركعتين ، ثم يتجه إلى المسعى ، ويسعى سبعة أشواط بين الصفا والمروة ، هذا إذا كان متمتعًا .



కాని ఖిరాన్ మరియు ఇఫ్రాద్ హజ్ లు చేయువారు తొలిసారి చేసిన తవాఫ్ తర్వాత సఈ చేసియుంటే, వారు ఇప్పుడు సఈ చేయనవసరం లేదు. అదే హజ్ యొక్క సఈ అగును. అప్పడు సఈ చేయకున్నట్లయితే ఇప్పుడు తప్పక సఈ చేయాలి.


సఈ తర్వాత ఇహ్రాం నిషిద్ధతలన్నీ ముగిస్తాయి. చివరికి భార్యాభర్తల సంభోగ నిషిద్ధత కూడా.


أما إن كان قارنًا ، أو مفردًا وقد سعى مع طواف القدوم ، فإنه لا يلزمه سعي ؛ لأن سعيه الأول هو سعي الحج ، وإن كان لم يسع في أول قدومه ؛ فيلزمه السعي. بعد السعي تنتهي محظورات الإحرام ، فيحل له كل شيء مُنع منه بسبب الإحرام .





హాజీ 11వ, 12వ రాత్రి మినాలో గడపటం తప్పనిసరి. (ఇష్టమున్న వారు 13వ రాత్రి కూడా ఉండ వచ్చును). రాత్రి గడపటం అంటే రాత్రి యొక్క అధిక భాగం మినాలో ఉండాలి.





పైన పేర్కొన్న పనుల్లో (1)రాళ్ళు విసరడం, (2)ఖుర్బానీ చేయడం, (3)క్షౌరం, (4)తవాఫ్. ఈ నాలుగు పనులు ఇదే క్రమంగా చేయడం సున్నత్. ఒక వేళ ఇందులో వెనకా ముందు జరిగినా ఏమీ అభ్యంతరం లేదు.

٧- يلزم الحاج أن يبيت في منى ليلة الحادي عشر والثاني عشر ( و ليلة الثالث عشر لمن يريد التأخر ) ، والمبيت هو: أن يبقى في منى أكثر الليل. وما ذكر من ترتيب الرمي ، ثم النحر ، ثم الحلق ، ثم الطواف، هذا هو السنة ، وإن قدَّم بعضها على بعض فلا حرج.


# పదకుండవ రోజు



ఈ రోజు హాజి రమె జిమార్ (రాళ్లు విసురుట) ఆవశ్యకం. దాని సమయం పొద్దు వాలిన వెంటనే మొదలవుతుంది. అంతకు ముందు విసురుట యోగ్యం కాదు. మరుసటి రోజు ఉషోదయం వరకు దీని సమయం ఉంటుంది. ముందు చిన్న జమరపై, తర్వాత మధ్య జమరపై, ఆ తరువాత పెద్ద జమరపై విసరాలి. క్రింద తెలుపబడే రీతిలో రమె జిమార్ చెయ్యాలిః



**اليوم الحادي عشر :**في هذا اليوم يلزم الحاج رمي الجمار ، ويبدأ الرمي من بعد الزوال ، ولا يجوز قبله ، وينتهي بطلوع فجر اليوم التالي ، ويبدأ برمي الجمرة الصغرى ، ثم الوسطى ، ثم الكبرى في أي وقت بعد الزوال ، وطريقة الرمي هي:




① తన వెంట 21 రాళ్ళు (శనగ గింజంత) చిన్నవి, తీసుకొని ముందు చిన్న జమరపై ఒక్కొక్కటేసి ఏడు రాళ్ళు విసరాలి. ప్రతి రాయితో అల్లాహు అక్బర్ అనాలి. ప్రతి రాయి చిన్న జమర చుట్టున్న హౌజులో పడునట్లు విసిరే ప్రయత్నం చేయాలి. పిదప ఆ జమరకు కొంచం కుడి వైపున జరిగి నిలబడి దీర్ఘంగా దుఆ చేయుట సున్నత్.

١- أن يأخذ معه إحدى وعشرين حصاة صغيرة ، ثم يذهب إلى الجمرة الصغرى ويرميها بسبع حصيات قائلا: (الله أكبر ) مع كل حصاة ، مع الحرص على أن يسقط الحصى في الحوض ، ويرمي الحصى واحدة واحدة ، ومن السنة أن يأخذ ذات اليمين قليلًا ثم يقف ويدعو طويلا.



②మధ్యలో నున్న జమర వద్దకు వెళ్ళి ఒక్కొక్కటేసి ఏడు రాళ్ళు దానిపై విసరాలి. ప్రతి రాయిపై అల్లాహు అక్బర్ అనాలి. దానికి కొంచెం ఎడమ వైపుకు జరిగి దీర్ఘంగా దుఆ చేయాలి.





③ తరువాత పెద్ద జమర వద్దకు వెళ్ళి ఏడు రాళ్ళు ఒక్కొక్కటేసి విసరాలి. ప్రతి రాయితో అల్లాహు అక్బర్ అనాలి. ఇక అక్కడ ఆగకుండా వెళ్ళిపోవాలి.

٢- بعد ذلك يذهب إلى الجمرة الوسطى ويرميها بسبع حصيات واحدة واحدة ، قائلا مع كل حصاة : ( الله أكبر) ، ثم من السنة أن يأخذ ذات الشمال ويقف ويدعو طويلًا. ٣- بعدها يذهب إلى الجمرة الكبرى ويرميها بسبع حصيات ، ويقول مع كل واحدة: (.الله أكبر ) ثم يذهب ولا يقف.




# పన్నెండవ రోజు:

ఈ రోజు పదకుండవ రోజు చేసిన తీరు చేయాలి. హాజి 13వ రోజు ఉండాలనుకుంటే చాలా మంచిది. ఆ రోజు మరియు 12వ రోజు చేసినట్లే చేయాలి.




12వ రోజు (మరియు 13వ రోజు ఉన్న వారు ఆ రోజు) రాళ్ళు విసిరన తరువాత కాబా వద్దకు వెళ్ళి తవాఫే విదాఅ్ చెయ్యాలి. తర్వాత మఖామె ఇబ్రాహీం వెనక, అక్కడ సాధ్యపడకుంటే ఎక్కడైనా రెండు రకాతులు చెయ్యాలి. బహిష్టు మరియు బాలంత స్త్రీలు ఈ తవాఫ్ చేయకుండా తిరిగి తమ దేశానికి వెళ్ళినా పాపమేమి లేదు.

**اليوم الثاني عشر** : يفعل كما فعل في اليوم الحادي عشر. إذا كان الحاج يريد أن يتأخر ويبقى حتى اليوم الثالث عشر .وهو الأفضل . فإنه يفعل في ذلك اليوم مثلما فعل في اليومين الحادي عشر والثاني عشر. بعد الرمي في اليوم الثاني عشر أو الثالث عشر .لمن تأخر. يذهب الحاج إلى البيت للطواف (طواف الوداع ) سبعة أشواط حول الكعبة ، ثم من السنة أن يصلي ركعتين خلف المقام ، إن تيسر ، أو في أي مكان من المسجد ، ويسقط هذا الطواف عن المرأة الحائض والنفساء.




ఎవరైనా పదవ తారీకున చేయవలసిన తవాఫె ఇఫ़ాజ అప్పుడు చేయకుండా ఇప్పుడు చేసినా ఫ़రవా లేదు, యోగ్యమే. అదే ఈ తవాఫె విదాఅ◌కు బదులుగా సరిపోతుంది. అంటే తమ దేశానికి తిరిగి వెళ్ళే ముందు చేసే తవాఫె విదాఅ◌కు బదులుగా ఈ తవాఫె ఇఫ़ాజ సరిపోతుంది. అయితే ఇలా చేసేవారు తవాఫె విదాఅ◌సంకల్పంతో కాకుండా, తవాఫె ఇఫ़ాజ సంకల్పం చేసుకోవాలి

ويجوز للحجاج أن يؤخروا طواف الإفاضة السابق إلى هذا اليوم ، ويكفيهم عن طواف الوداع ، فلو أخر طواف الإفاضة إلى هذا اليوم جاز ، ولكن ينويه عن طواف الإفاضة ، لا عن طواف الوداع.



ఆ తర్వాత హాజి ఆలస్యం చేయకుండా తన సమయాన్ని జిక్ర్, దుఆ మరియు తనకు లాభం చేకూర్చే విషయాల్లో గడుపుతూ మక్కా నుండి వెళ్ళిపోవాలి. అయితే ఎవరైనా ఏదైనా అవసరంగా, ఉదాః తన మిత్రుని కొరకు వేచిస్తూ, లేదా తనకు దారిలో అవసరముండే సామానుల కొనుగోళు వగైరాలకై కొంత సమయం మాత్రమే ఆగుతే పాపం లేదు. (కాని దూర దేశాల నుండి వచ్చినవారు హజ్ తర్వాత మక్కాలో కొద్ది రోజుల నివాసం చేస్తే వారు మక్కాను వదలి వెళ్ళిపోయే రోజున తవాఫె విదాఅ◌ చేయాలి).

بعد ذلك يجب على الحاج أن لا ينشغل بشيء ، بل يخرج من مكة مستغلًا وقته بالذكر ، والدعاء ، واستماع ما ينفع. ولا بأس من البقاء بعد الطواف لوقت غير طويل ، مثل أن ينتظر رفاقه ، أو يُحمل أغراضه ، أو يشتري ما يحتاج إليه في طريقه ، ونحو ذلك.

# హజ్ యొక్క రుకున్ లు




① ఇహ్రామ్

② అరఫాత్ లో నిలవడం




③ తవాఫె ఇఫాజ (తవాఫె హజ్)




④ సఫా మర్వా మధ్యలో సఈ

**ఈ నాలిగిట్లో ఏ ఒక్క రుకున్ వదలినా అతని హజ్ నెరవేరదు**

**أركان الحج** : ١- الإحرام ٢ – الوقوف بعرفة ٣- طواف الإفاضة (الطواف يوم العيد) ٤- السعي بين الصفا والمروة، **من ترك شيئا من هذه الأركان لم يصح حجه.**

# హజ్ యొక్క వాజిబులు

① మీఖాత్ నుండి ఇహ్రాం చేయడం

② పగలు వచ్చినవారు సూర్యాస్తమయం వరకు అరఫాత్ లో నిలవడం

③ ముజ్ దలిఫాలో ఫజ్ర్ తరువాత ప్రకాశమాన వరకు రాత్రి గడపడం. అయితే వృద్ధు లు, స్త్రీలు అర్ధ రాత్రి వరకు ఉండి తరలిపోతే పాపం లేదు

④ 11, 12, (13వ) రాత్రులు మినాలో గడపడం

⑤ పై మూడు రోజుల్లో రాళ్ళు విసరడం

⑥ క్షౌరం చేయించుకోవడం

⑦ తవాఫె విదాఅ

















పై ఏడిట్లో ఏ ఒక్క వాజిబ్ వదలినా అతనిపై దమ్ విధిగా అవుతుంది. అది ఒక మేక లేదా ఆవు మరియు ఒంటెలో ఏడవ వంతు హరం లో ఉండే బీదవారికి దానం చేయాలి.

**واجبات الحج :** ١- الإحرام من الميقات. ٢- الوقوف بعرفة إلى غروب الشمس لمن وقف نهارًا. ٣- المبيت بمزدلفة إلى الفجر حتى يسفر جدًا ، إلا الضعفاء والنساء ، فيجوز إلى منتصف الليل. ٤- المبيت بمنى ليالي التشريق. ٥- رمي الجمار أيام التشريق. ٦- الحلق أو التقصير. ٧- طواف الوداع. من ترك شيئًا من هذه الواجبات فعليه دم ، وهو ذبح شاة ، أو سُبع بقرة أو سُبع بدنة لفقراء الحرم.

# మస్జిదె నబవి దర్శనం

నమాజ్ చేసే ఉద్దేశ్యంతో మస్జిదె నబవి దర్శనం పుణ్యకార్యం. సహీ హదీసు ప్రకారం అందులో చేసే ఒక నమాజ్ పుణ్యం ఇతర మస్జిదులో చేసే వెయ్యి నమాజుల కన్నా అతిఉత్తమం. మస్జిదె హరాం మక్కా తప్ప. (అందులో ఒక నమాజు పుణ్యం మస్జిదె నబవిలోని వంద నమాజులకు సమానం). మస్జిదె నబవి దర్శనం సంవత్సరమెల్లా ఎప్పడు చేసినా పుణ్యమే. దానికొక ప్రత్యేక సమయమేమి లేదు. అది హజ్ లో ఒక భాగం కూడా ఎంత మాత్రం కాదు.

అచ్చట ఉన్నంత సేపట్లో ప్రవక్త మరియు వారి ఉత్తమ సహచరులైన అబూ బక్ర్, ఉమర్ రజియల్లాహు అన్హుమాల సమాధుల దర్శనం చేయడం పుణ్యకార్యం.

సమాధుల దర్శనం ప్రత్యేకంగా పురుషులకు మాత్రమే ఉంది. స్త్రీలకు లేదు. మస్జిదె నబవి యొక్క ఏ వస్తువును కూడా ముట్టుకొని శరీరానికి తుడుచు కొనుట, సమాధి యొక్క తవాఫ్ చేయుట, దుఆ సమయాన దాని వైపు ముఖము చేయుట లాంటి పనులు ధర్మా నికి విరుద్ధమైనవి గనక యోగ్యం లేవు.

**زيارة المسجد النبوي :** تستحب زيارة مسجد رسول الله . ﷺ .للصلاة فيه ، وذلك لما ورد من أن الصلاة فيه خير من ألف صلاة فيما سواه ، إلا المسجد الحرام ، وزيارة هذا المسجد مشروعة طوال العام وليس لها وقت مخصوص ، وليست من الحج. ويستحب ما دام المسلم في هذا المسجد أن يزور قبر النبي. ﷺ .وصاحبيه أبي بكر وعمر ﷺ . وزيارة القبور خاصة بالرجال دون النساء. ولا يجوز لأحدٍ التمسح بشيء من الحجرة النبوية ، أو الطواف بها ، أو استقبالها حال الدعاء.